5

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



నేడు విశాఖకు ప్రధాని మోడీ

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 332 బుధవారం 8 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## ప్రియాంకాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు..



2లో.

హైదరాబాద్ బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి

ప్రియాంకాగాంధీపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు

బీజేపీ కార్యాలయంపై రాళ్లు రువ్విన కాంగ్రెస్ శ్రేణులు

బీజేపీ దళితమోర్చా కార్యకర్త తలకు గాయం

# కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత..!



కీలక అంశాలను ప్రస్తావించిన హైకోర్టు

హెచ్ఎండీఏ పరిధికి మించి డబ్బులు బదిలీ

చేసినట్లు ఆర్డర్ కాపీలో తెలిపిన హైకోర్టు

కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ

జరగాలన్న హైకోర్టు

హైదరాబాద్,జనవరి 7(జర్నలిస్ట్ వార్త):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. హెచ్ఎండీఏ పరిధికి మించి డబ్బులు బదిలీ చేసినట్లు ఆర్డర్ కాపీలో హైకోర్టు పేర్కొంది. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని కోర్టు అభిప్రాయపడింది. అలాగే ఈ చెల్లింపుతో ఎవరు లబ్ధి పొందారో కూడా తెలియాలని ఆర్డర్ కాపీలో పేర్కొంది.కేటీఆర్ దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్నాయని కోర్టు తెలిపింది. మిగతాది 2లో...

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ




ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని రాజకీయ పార్టీల ఆరోపణలు

మీడియా ముందుకువచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్

ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని స్పష్టీకరణ

హైదరాబాద్,జనవరి 7(జర్నలిస్ట్ వార్త):
కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ అని స్పష్టం చేశారు. ఈవీఎంలు అత్యంత భద్రతతో కూడినవని, ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని పేర్కొన్నారు. మిగతా 2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు



2లో.

బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

మీడియా సమావేశంలో హరీష్ రావు

# ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా

ఇవాల్టి అడ్డంకులే రేపటి

విజయానికి సోపానాలు

నా పునరాగమనం ఎదురుదెబ్బ

కంటే బలంగా ఉంటోంది

క్వాష్ పిటిషన్ కొట్టివేత తరవాత

ఎక్స్‌లో కెటిఆర్ఎస్ పోస్ట్

హైదరాబాద్,జనవరి 07 జర్నలిస్ట్ జర్నీ న్యూస్ :
ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటామని అన్నారు. అబద్దాలు తనను దెబ్బతీయలేవన్నారు. కుట్రలతో తన నోరు మూయించలేరని.. ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు అని ట్వీట్ చేశారు.



## భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి

కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది

సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్

మంత్రి పొంగులేటి వ్యంగ్య వ్యాఖ్యలు



హైదరాబాద్,జనవరి 7(జర్నలిస్ట్ వార్త): దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మిగతాది 2లో...

# రైతు భరోసా పై స్పీడ్ పెంచండి

- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం

హైదరాబాద్ జనవరి 7(జర్నలిస్ట్ వార్త)::
జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేయనున్న రైతుభరోసా పథకానికి సంబంధించిన చర్యలను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన విధంగా ఈ యాసంగి నుండి వ్యవసాయానికి అనువైన భూములన్నంటికి రైతుభరోసా వర్తింపచేసి, వ్యవసాయయోగ్యం కాని భూములను గుర్తించేందుకు సాంకేతికతను



వాడుకోవాలన్నారు. మంత్రి వి విధ సాంకేతికత కంపెనీల ప్రతినిధులతో మా ట్లాడి వ్యవసాయ యోగ్యంకాని భూముల వర్గీకరణను, మండలాల వారిగా, గ్రామాల వారి గా భూముల విస్తీర్ణాలు, సర్వే నెంబర్లవారిగా సమర్పించడానికి వారి వద్దగల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కూడా రెవి న్యూ, వ్యవసాయశాఖ వారి సేవలు వినియోగించుకుని, గ్రామాల వారిగా సర్వే చేసి అట్టి భూములను నిర్ధారణ చేయాలని నిర్ణయించిన ట్లు తెలిపారు. వ్యవసాయ, అనుబంధరంగా ల బడ్జెట్ ప్రతిపాదనలు పథకాల పురోగతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా మంత్రి ఈ సంవత్స రం ఇప్పటిదాకా అమలు చేసిన పథకాల వివరాలు, రానున్న 3 నెలల ప్రణాళిక, వచ్చే ఆర్థిక సంవత్సరం కోసం ప్రతిపాదించిన పథకాలు, కేంద్ర ప్రభుత్వ వాటా గురించి వ్యవసాయ శా ఖ సంచాలకులు గోపి, ఉధ్యానశాఖ సంచాలకులు యాస్మిన్ బాషా, మార్కెటింగ్, కోఆపరేటివ్ సంచాలకులు ఉదయ్ కుమార్ వివరించారు

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

తలచుకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి



2లో.

# జనవరి 13 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన ఇంటర్ బోర్డు

కాలేజీలు తిరిగి 17న తెరుచుకుంటాయని వెల్లడి

11న రెండో శనివారం, 12న ఆదివారం సాధారణ సెలవులు

హైదరాబాద్,జనవరి 7(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ఇంటర్ బోర్డు సంక్రాంతి సెలవులను ప్రకటించింది. నాలుగు రోజుల పాటు ఇంటర్ కాలేజీలకు సెలవులు ఇస్తూ ప్రకటనను విడుదల చేసింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా జనవరి 13 నుంచి 16 వరకు ఇంటర్ కాలేజీలకు సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కాలేజీలు తిరిగి జనవరి 17న తెరుచుకుంటాయని ఆ ప్రకటనలో తెలిపింది.సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సెలవు రోజుల్లో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదని కాలేజీలకు సూచనలు చేసింది. క్లాస్‌లు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సంక్రాంతికి నాలుగు రోజులు సెలవులు కాగా, అంతకుముందు రెండు రోజులు సాధారణ సెలవులు ఉన్నాయి. 11న రెండో శనివారం, 12న ఆదివారం ఉంది. దీంతో ఆరు రోజుల పాటు కాలేజీలు మూతబడనున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

### బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు
### ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
### హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు
### ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
### మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ



హైదరాబాద్,జనవరి 7(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు' అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.

# కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత..!

**(మొదటి పేజి తరువాయి)**అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లు చెప్పింది. నిబంధనలకు విరుద్ధంగా నిధులు బదిలీ చేశారని ఆరోపణలు వచ్చాయని వెల్లడించింది. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూరినట్లు ఆరోపణలు ఉన్నట్లు వెల్లడించింది.ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ధి చేకూర్చారని ఆరోపణలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. ఆరోపణల మేరకు పలు సెక్షన్ల కింద ఏసీబీ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసే అధికారాన్ని కోర్టు కొన్ని సందర్భాల్లోనే వాడాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది. దర్యాప్తు అన్యాయంగా ఉంటేనే కోర్టు తన అధికారాన్ని ఉపయోగించాలని వెల్లడించింది. పోలీసుల అధికారాలను హరించాలనుకోవడం లేదని కోర్టు పేర్కొంది. ఏసీబీ చేసిన ఆరోపణలపై తాము విచారణ చేయాలనుకోవడం లేదని వ్యాఖ్యానించింది.ప్రజాధనానికి మంత్రులు ట్రస్టీలుగా పనిచేయరని కేటీఆర్ తరఫు న్యాయవాది తెలిపారు. అయితే కేటీఆర్ తరఫు న్యాయవాదితో హైకోర్టు విభేదించింది. ప్రజల ఆస్తులకు మంత్రి బాధ్యుడిగా ఉండాలని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పలు కేసుల్లోని సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. ఉత్తమ పాలన అందించే బాధ్యత మంత్రిపై ఉంటుందని పేర్కొంది.

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ

**(మొదటి పేజి తరువాయి)** ర్యాండమ్ గా వీవీ ప్యాట్ లలోని స్లిప్పులను లెక్కిస్తున్నామని, వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపులో ఇప్పటివరకు ఎక్కడా తేడా రాలేదని తెలిపారు. పోలింగ్ శాతం పెరుగుదలపైనా తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి ఎంతో పోలింగ్ శాతం నమోదైందో ఒకసారి ప్రకటిస్తున్నామని రాజీవ్ కుమార్ తెలిపారు. పోలింగ్ సమయం ముగిశాక... అప్పటికే క్యూలైన్లలో ఉన్నవారు ఓటేస్తున్నారని, కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు కూడా పోలింగ్ జరుగుతోందని వెల్లడించారు. అందువల్ల పోలింగ్ శాతంపై చివరి లెక్కలు ఆలస్యంగా వస్తున్నాయని వివరించారు. గత కొన్నేళ్లుగా ఎన్నికల్లో ఓడిపోయిన రాజకీయ పార్టీలు ఈవీఎంలను నిందిస్తుండడం తెలిసిందే. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందంటూ పలు పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం పైవిధంగా స్పందించింది.

## ప్రియాంకాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు..

హైదరాబాద్,జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): :కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేశ్ బిదూరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా మారుస్తామని ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడుతోంది. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడి చేశారు. రమేశ్ బిదూరి ఫొటోను చెప్పులతో కొడుతూ హంగామా చేశారు. రమేశ్ బిదూరి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. బీజేపీ కార్యాలయం లోపల నుంచి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు కర్రలతో దాడి చేయగా... బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో బీజేపీ దళితమోర్చా కార్యకర్త తలకు గాయమయింది. ఈ క్రమంలో అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# రైతు భరోసా పై స్పీడ్ పెంచండి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదో అధికారులు గమనించాలని, దానిని బట్టి రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఉన్న అధికారులు నిర్లిప్తత వీడి తదనుగుణంగా పనిచేయాలని హితవు పలికారు. ప్రజాప్రతినిధుల నుండి వచ్చే విజప్తులను పెండింగ్ లో పెట్టడం మంచి పద్ధతి కాదని, వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ అది వారి పరిధిలోనికి రాకపోయినా, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లేకపోయినా ఈ విషయాన్ని ప్రజాప్రతినిధికి తెలియ చేయాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు. ముఖ్యంగా మార్కెటింగ్ లో మార్కెట్ కమిటీల పునర్విభజనకు వస్తున్న ప్రతిపాదనలు దీర్ఘకాలం పెండింగ్ లో పెట్టడంపై మార్కెటింగ్ కార్యాలయ ఉన్నతోద్యోగిపై అసహనం వ్యక్తం చేసి మూడు రోజుల్లో అన్ని విజప్తులను పరిశీలించి రిపోర్టు పంపించాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఉదయ్ కుమార్‌ని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత తెలుసుకుని పనిచేయాలని హితవు పలికారు. రైతులు, ప్రజా ప్రతినిధుల, మంత్రి నుండి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. పరిష్కారంలో జాప్యంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

### తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి

హైదరాబాద్,జనవరి 7(జర్నలిస్ట్ వార్త): బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన





మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
బుధవారం 8 జనవరి 2025

# భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ పనులు వేగవంతం చేయాలి

## - పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





హనుమకొండ/జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే పాల్గొన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై చర్చించారు. భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు. బండ్ ఆవరణలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో పార్క్ లలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమత్తులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. బాలసముద్రం, పోతన నగర్ లలో ఉన్న జిడబ్ల్యూఎంసీ డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని, సదరు కాంట్రాక్టర్ తీసుకున్న పనులను అన్నింటిని సమవుజ్జీగా ప్రారంభించాలని నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ అనుగుణంగా నగరంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు ప్రత్యేక అధికారాలు జారీ చేశారు.

హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే, రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుంది. ప్రధాన రహదారుల్లో ఉన్న భవనాలకు వెనక్కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ లలో గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ భవన్ నుంచి రెడ్డి కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డు వెడల్పులో ఉన్న వారికి రెండుపడకల ఇళ్లు మంజూరు చేయాలని తెలిపారు. పోతన నగర్ రోడ్డు వైడ్డింగ్, భద్రకాళి అమ్మవారి పార్కింగ్, పెద్దమ్మగడ్డ చివర రోడ్డు విస్తరణ పరిశీలించాలని, బాధితులు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో ఇంకా ఏమైనా ఖబ్జాలు ఉంటే అధికారులు వెంటనే దృష్టికి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని,రోడ్డుపై ఉన్న వారిని లోపలికి తీసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధాన రహదారుల వెంట ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ప్రధానంగా రద్దీగా ఉండే దవాఖానలు,షాపింగ్ మాల్స్,హోటల్స్ లలో గ్రౌండ్ లలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరి ముఖ్యంగా నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల భవనాలకు పార్కింగ్ సౌకర్యం ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం భక్తుల సాంద్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కల్పించకుండా ఉండేలా రెవెన్యూ,కార్పొరేషన్ ,టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పార్కింగ్ ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళాశక్తి కాంటీన్ లు ఇప్పటికీ నియోజకవర్గంలో 3 అందుబాటులో ఉన్నాయి. మహిళలకు చేయూత ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేకంగ అమలు చేస్తున్న పథకం ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ లను నగరంలో మరిన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో, ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో, రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ ఆటోలు 142 ఉన్నాయి. నిరంతరం డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ పనులను ఎప్పటికప్పుడు చేయాలని అధికారులకు కోరారు. నగరంలో ప్రధానంగా ఉన్న పార్క్ ల అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని వెల్లడించారు. కాజీపేట నుంచి సోముడి మార్గంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు జరిగాయి. హంటర్ రోడ్డు లోని విష్ణుప్రియ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో వెంటనే సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాలిటెక్నిక్ కళాశాల నిర్మానం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని, శంకుస్థాపన చేసి పనులను వేగవంతం చేయాలని కోరారు. కుల సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం నిధులు విడుదల,స్థల కేటాయింపు అంశాలపై చర్చించారు. మంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ,అర్థవంతంగా నిర్మాణం లో ఉన్న గృహాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు.

### అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

#### హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య

అర్హులైన లబ్ధిదారులకు అందించనున్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని మరిన్ని కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ట్రాఫిక్ ఏసీపీ భాను కిరణ్, కుడా ఈఈ భీంరావు, ఇరిగేషన్ ఈఈ సీతారాం నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, తహశీల్దార్లు భావ్ సింగ్, శ్రీపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి,టౌన్ ప్లానింగ్, స్మార్ట్ సిటీ, విద్యుత్తు శాఖ, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు జాతర విజయవంతంగా నిర్వహించేందుకు

# సమన్వయంతో కృషి చేయాలి

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు




హనుమకొండ/జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ, తేదీన ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు ముందస్తుగా మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలాన్నారు. అంబులెన్స్ లు అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా ఆ శాఖా అధికారులు విద్యుత్ సరఫరా అందించాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపడా ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జాతరలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన కమిటీ సభ్యులను నిర్ధారించడం జరిగిందన్నారు. వచ్చే శుక్రవారం నాటికి కమిటీ సభ్యులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

### జాతర అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు కావాలి



రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో వర్ధన్నపేట ఎమ్మెల్యే వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. మల్లన్న జాతర అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు కావాలని అన్నారు. జాతర అభివృద్ధికి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

### మల్లన్న జాతర సమర్థవంతంగా నిర్వహించాలి

మల్లన్న జాతర గతంలో జరిగిన మాదిరిగానే ఈసారి జరగబోయే జాతరను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతరలో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలి, తాగునీటి సరఫరాలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించినట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతరలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు.

### కార్పొరేషన్ పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర తరువాత ఈ ప్రాంతంలో జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లన్న స్వామి జాతర మాత్రమేనని వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. జరగనున్న జాతరలో భాగంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఫాగింగ్ మిషన్ జాతరలో ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్పొరేషన్ పరంగా జాతరకు సంబంధించిన అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

### సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి

పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తరలింపులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ సమస్య లేకుండా సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మల్లన్న జాతర అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

### మల్లన్న జాతరకు సిబ్బందితో పాటు వాహనాలు అందుబాటులోకి తీసుకువస్తాం

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతరకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు సిబ్బందిని కేటాయిస్తామని, చెత్త తరలింపు కోసం స్వచ్ఛ ఆటోలను సిద్ధంగా ఉంచుతామన్నారు. కుడా తరపున కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు.

### జాతరలో భక్తులకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి

జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కోరారు. మున్సిపల్ శాఖ అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. మల్లన్న జాతరకు భక్తులు ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. కుడా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు.

### జాతరకు కావలసిన ఏర్పాట్లు చేపెడతాం

ఐనవోలు మల్లన్న దేవాలయంలో జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని కుడా చైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు. అనంతరం జాతరకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి, టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి, ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.














# పత్తి గటాన్ పడి కూలి మృతి

## స్వప్న జిన్నింగ్ లో ప్రమాదం



బోథ్/జనవరి07(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగ్ లో ఓ కూలి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయనపై గటాన్ పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ ఐ ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షిద్ నగర్ కాలనీకి చెందిన గాయక్వాడ్ సంతరామ్(54) అనే వ్యక్తి గత 2 నెలలు గా స్థానిక స్వప్న జిన్నింగ్ లో కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిన్నింగ్ ఆవరణలో దీపక్ అనే మరో కూలితో కలిసి పత్తి గటాన్ లు ఒక క్రమంలో పెడుతుండగా ప్రమాదవశాత్తు 1.7 క్వింటాల్లా బరువున్న గటాన్ సంతరామ్ పై పడింది. దింతో ఆయన ముఖం పై చాతి పై గటాన్ బలంగా పడటంతో ఆయనకు తీవ్ర రక్తస్రావం అయి స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వ సివిల్ అస్పత్రి కి తరలించి చికిత్సలు చేయించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య గాయకవాడ్ నీలాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



బోథ్/జనవరి07(జర్నలిస్ట్ వార్త): ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఏఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్ ప్రోటోకాల్ చైర్మన్ వేణుగోపాల్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మావల లోని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసానికి వారి ఆతిథ్యం మేరకు వారి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి అతిథులను ఘనంగా సన్మానించారు.అనంతరం జిల్లాలోని రాజకీయాలపై, సమస్యలపై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ మాజీ మంత్రి వేణుగోపాల చారి జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జి ఆత్రం సుగుణక్క నియోజకవర్గ ఇంచార్జిలు ఆడే గజేందర్ కంది శ్రీనివాస్ రెడ్డి శ్యామ్ నాయక్ తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి సారంగాపూర్ మాజీ జెడ్పిటిసి పత్తి రాజేశ్వర్ రెడ్డి ఏఐసిసి మెంబర్ నరేష్ జాదవ్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూ ఐ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయండి



బోథ్ /జనవరి07(జర్నలిస్ట్ వార్త): ఉమ్మడి బోథ్ మండలంలోని పార్డి-కే గ్రామపంచాయతీలోని గోల్లాపూర్, మామిడిగుడా, గొల్లాపూర్ తాండ గ్రామాలని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం బోథ్ మండల అభివృద్ధి అధికారిని కలిసిన బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, గ్రామాల ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 200 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయబోతుందని, బోథ్ మండలంలోని మామిడిగూడా, గొల్లాపూర్, గొల్లపూర్ తాండాలను కలిపి ఒక గ్రామపంచాయతీగా పరుపులపల్లె, టివిటిపల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మండల అభివృద్ధి అధికారిని కోరడం జరిగిందని తెలిపారు, దీనివల్ల నూతన సోనాల మండలంలో మరో రెండు గ్రామపంచాయతీలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల,చంటి మేస్త్రం లాలూ రామ్ తొడసం ముత్యం, మేస్రం దత్తు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అదిలాబాద్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన : ఎంపీ జి.నగేష్





బోథ్ /జనవరి07(జర్నలిస్ట్ వార్త) :పీఎం జన్మాన్ నిధులు, ఆర్టికల్ 275 నిధుల నుంచి మినీ గురుకులాల భవనాలు, ఆశ్రమ పాఠశాల దర్మెటోరీ మల్టిపురపస్ భవన్ నిర్మాణానికి మంగళవారం పార్లమెంట్ సభ్యులు జి.నగేష్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.అదిలాబాద్ నియోజకవర్గం బేల మండలం లోని మండలంలోని సదల్ పూర్ లో అదనపు గదుల నిర్మాణానికి 40 లక్షలతో మంజూరు, పొన్నల దేవజీ గుడలో మల్టి పర్పస్ సెంటర్ నిర్మాణానికి రూ.60 లక్ష లతో మంజూరు అయిన వాటికి శంఖుస్థాపన సయిాద్ పూర్ లో 50 లక్షలతో ఆశ్రమ పాఠశాలలో దర్మెటరీ గదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దత్త గణేష్, రాము నవీన్ మహేష్ రాజు మోరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య చిత్రపటానికి నివాళ్ళు



నల్లగొండ/జనవరి07(జర్నలిస్టు వార్త): మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు గుద్దేటి చిన్న సైదులు తండ్రి పుల్లయ్య మొదటి సంవత్సరీకంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు మంగళవారం వారి నివాసానికి వెళ్లి గుద్దేటి పుల్లయ్య చిత్రపటానికి మన నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్ధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ,కార్యదర్శి మేడిపల్లి సైదులు,కోశాధికారి రాచమల్ల వెంకన్న ,తాండవ కృష్ణ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీని కలిసిన యువనాయకులు



సత్తుపల్లి /జనవరి7(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్ పట్నంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువ సేవ సమితి అధ్యక్షుడు గంట సదానంద ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ ని కలిశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ యువ సేవా సమితి చేస్తున్న కార్యక్రమంని సేవ సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు అధ్యక్షులు పుట్టా నితిన్ సేవాసమితి ద్వారా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.అతి చిన్న వయసులో కార్యక్రమాలు ప్రారంభించి అనేక ప్రాంతాలలో కార్యక్రమాల చేయటం, గత సంవత్సరం నా చేతుల మీదుగా అవార్డు తీసుకొని ఈ బృందం భవిష్యత్తు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని తెలియజేశారు. సేవా సమితి ప్రతి సభ్యుని అభినందించారు.ఈ కార్యక్రమంలో యువసేవా సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు , అధ్యక్షులు పుట్టా నితిన్, యువసేన ఇంచార్జ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిణి



తల్లాడ/జనవరి07(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని గూడూరు గ్రామంలో మాజీ సర్పంచ్ అనుములు బుద్ధి సాగరం, మంగళవారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా. రాగమయి దయానంద్ విజయకుమార్ చెక్కులు పంపిణి చేశారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు గుండ్ల గాని ఎల్లయ్య, తోట బాబురావు, కొమ్మినేని లలితమ్మ, స్వయంగా చెక్కులను పంపిణీ చేశామన్నారు..ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య, రాయల రాము, సామినేని రామ్ అప్పారావు, జక్కంపూడి రమేష్ నాగులు మేర, అడపా అనిల్ రామకృష్ణ నరసరావు, నాగేశ్వరావు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .

## లబ్ది దారులకు నేరుగా చెక్కుల పంపిణి



తల్లాడ/జనవరి07(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో జక్కంపూడి కిషోర్ ఇంటి ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు తాళ్లూరు సీత,గమ్మలపాటి నరసింహారావు , స్వయంగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మట్టా. రాగమయి దయానంద్ విజయకుమార్ చెక్కులు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య, రాయల రాము, సామినేని రామ్ అప్పారావు, జక్కంపూడి రమేష్ నాగులు మేర రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిజంలో ఆదర్శప్రాయుడు అద్దంకి నాగేశ్వరావు




నలగొండ/జనవరి07 (జర్నలిస్టు వార్త): జర్నలిస్టుల హక్కుల సాధన కోసం స్వర్గీయ నాగేశ్వరావు కృషి చేశారని ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జై రాజు అన్నారు. మంగళవారం నాగేశ్వరావు వర్ధంతి సందర్బంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు లో గల ప్రెస్ క్లబ్లో ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వరావు అన్నారు. పేద జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ద్వారా చేయూతనిచ్చేవాడని సందర్భంగా గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ తన సహచరుడు అయిన అద్దంకి నాగేశ్వరావు మిర్యాలగూడ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. మరో సీనియర్ వాడపల్లి రమేష్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పని చేశామని . ఉమ్మడిగా ఉంటూ శాంతి సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆనాటి జర్నలిస్ట్ అద్దంకి నాగేశ్వరావు కు దక్కుతుందని పేర్కొన్నారు. అన్వేషి ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ నాగేశ్వరావు ఆంధ్రజ్యోతి మిర్యాలగూడ ఇన్చార్జిగా ఉన్న సమయంలో ఆయన సహకారంతో విశ్లేషత్మక కథనాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగేశ్వరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించారని గుర్తు చేశారు. పయిలం ఎడిటర్ పేర్ల వెంకటయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం స్వర్గీయ నాగేశ్వరావు కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ లక్ష్మణ్ సాగర్, నేటి తెలంగాణ ఇంచార్జ్ అలుగుబెల్లి వెంకట్, ఉమామహేశ్వర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



రాయపర్తి/ జనవరి 7(జర్నలిస్ట్ వార్త): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఓ బి సి మోర్చా రాష్ట్ర నాయకులు చిన్నాల వాసు లు అన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్ కు కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల గణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే బీసీల రిజర్వేషన్లు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి మాట తప్పారని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలనీ బిజెపి ఓబీసీ మోర్చా డిమాండ్ చేస్తుందని అన్నారు.ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బిసి లకు కేటాయిస్తామన్న హామీ సైతం అమలు కాలేదు గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు పరచకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్,బీజేవైఎం నాయకులు గోరంట్ల ప్రభాకర్, నిమ్మల అనిల్, జక్కుల సందీప్, రాసాల రాకేష్,భాస్కర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజా వాణికి జిల్లా ప్రజల వివిధ సమస్యలపై దరఖాస్తులు కలెక్టరకు స్వయంగా అర్జీ పెట్టుకోగా వాటిని స్వీకరించి, పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో 88 దరఖాస్తులు రాగా జడ్పీ సీఈవోకి 26, రెవెన్యూ శాఖకు 18 దరఖాస్తులు వచ్చాయి మిగతావి వివిధ శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి,డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ లు హక్కులు సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి



తల్లాడ/జనవరి07(జర్నలిస్ట్ వార్త): క్రైస్తవ లు హక్కులు సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బిషప్ ఎండి సుదర్శన్ అన్నారు. మంగళవారం మండలంలో గొల్లగూడెం గ్రామంలో టిసిసి మీటింగ్ ఘనంగా నిర్వహించారు . టి సి సి ముఖ్య అతిథులు బిషప్ ఎండి సుదర్శన్ టీ సిసి రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా ఇళ్ల స్థలాలు క్రైస్తవ స్మశానిక వాటిక ఇచ్చే విధంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.కోరారు. క్రైస్తవులందరూ ప్రేమ కలిగి ఉండాలని క్రైస్తవ లు హక్కులు సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి నిరీక్షణ రావు మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని తెలియజేశారు. ప్రేమ కరుణ జాలి దయ గుణం కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని. ఈ కార్యక్రమంలో కర్ణమ్మ. ప్రమీల,బాబురావు. దేవ సహాయం. నారపోగు ప్రసాద్,,సంఘస్తులు క్రైస్తవులందరూ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
బుధవారం 8 జనవరి 2025

# రోడ్డు భద్రత-ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**-సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి**





కల్లూరు పట్టణం/జనవరి 07(జర్నలిస్ట్ వార్త): రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. వాహనాలను క్రాస్ చేసే సమయంలో అప్రమత్తతో ఉండాలని ఆయన కోరారు. మూల మలుపుల వద్ద వేగనియంత్రణ అవసరమని, సూచిక బోర్డులను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వలన అనేక ప్రమాదాలు సంభవిస్తే అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని డిపో మేనేజర్ సందర్భంగా గుర్తు చేశారు. రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి షీల్డు బహుకరించారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని ఆర్టీసీ సత్తుపల్లి డిపో వారు అందించారు. అనంతరం ఎంఈఓ నివేదిత మాట్లాడుతూ విద్యార్థులు మరి ముఖ్యంగా రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. వేగ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదారం నుండి బయటపడవచ్చు అని ఆమె విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ హత్య కేసులో దోషులను శిక్షించాలి





తల్లాడ/జనవరి07(జర్నలిస్ట్ వార్త): తల్లాడ యువ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆధ్వర్యంలో ముఖేష్ చంద్రకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ తల్లాడ మండలంలోని రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణరావు మాట్లాడుతూ చతిశ్ గడ్ రాష్ట్రంలో బస్తార్ జిల్లా బీజాపూర్ లో ఓ జాతీయ ఛానల్ లో యువ జర్నలిస్టుగా పనిచేస్తూ ముఖేష్ చంద్రకర్ 120 కోట్ల రోడ్ల నిర్మాణం ప్రాజెక్టులో భారీ కుంభకోణాన్ని వెలికి తీశారని కక్ష సాధింపు చర్యగా కాంట్రాక్టర్ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ అత్యంత కిరాతకంగా హతమార్చిన దోషులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండించారు పత్రికా స్వేచ్ఛను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కాపాడాలని ఈ నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల రిపోర్టర్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, మోదుగు జయరాజు, రుద్రాక్ష నరసింహచారి,చలపతి గౌడ్, గొడ్ల బాబురావు,మెహరాజ్,శేషగిరిరావు, లాజర్,నారపోగు ప్రసాద్,నరసింహారావు,బోనాసి శ్రీనివాసరావు, ఏసు, దారెల వెంకటేశ్వరావు, జర్నలిస్టులు తదితరుల పాల్గొన్నారు.

# గొంతుపై కత్తితో నిరసన చేపట్టిన వికలాంగులు

**- ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్**



వర్ధన్నపేట/జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చలేదని వికలాంగులు గొంతుపై కత్తితో నిరసన చేపట్టారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో చేపట్టిన నిరసన కార్యక్రమం వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా చేస్తానని అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాటను నెరవేర్చకుండా వికలాంగుల ఆత్మగౌరవాన్ని కాలరస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయం ముందు ఒకలా ప్రవర్తించి, ఎన్నికలు పూర్తయి అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయినప్పటికీ ఇచ్చిన మాటను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చకుండా వికలాంగుల సంక్షేమ శాఖను గొంతు కోసినట్లుగా భావించి, అందుకు నిదర్శనంగా గొంతుపై కత్తి పెట్టుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తూ, ప్రత్యేక వికలాంగుల శాఖ ఏర్పాటు చేయకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో విపరీతమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుని హొదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా గుర్తించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడతానని మాటలు చెప్పిన ముఖ్యమంత్రి నేడు మరిచిపోయారని గుర్తు చేశారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి, వికలాంగుల సంక్షేమ శాఖకు 3000 కోట్ల నిధులు కేటాయించి, వికలాంగుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని వెంటనే ప్రత్యేకంగా సమావేశపరిచి ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగుల సమాజానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉద్రిక్తం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, వరంగల్ జిల్లా ఉప ఇన్చార్జ్ గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

## ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి -విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం



విశాఖపట్టణం,జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు.మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్ట్‌లను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

**- అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలి**

**- గ్రామాల్లో అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి**

**- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్/జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పెద్దపెండ్యాల గ్రామ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా: కడియం కావ్య సమావేశం నిర్వహించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తున్నాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కుడా అధికారులు, గ్రామ ముఖ్య నాయకులతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పెద్దపెండ్యాల గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పెద్దపెండ్యాల గ్రామంలో 1కోటి 60లక్షల కూడా నిధులతో 1.45 కిలోమీటర్ల సిసి రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. 26 ఫీట్ల వెడల్పుతో రెండు వైపులా డ్రైనేజి నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తుల సహకారం అవసమని రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయే యజమానులతో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడి ఒప్పించాలని సూచించారు. గ్రామస్తులు సహకరిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అందుకు గ్రామస్తులు అందరూ ఒక్క తాటిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, కుడా అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం భూముని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఐనవోలు/జనవరి07(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని శివాలయం భూమిని ఆక్రమించున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి శివాలయం భూమి ఆక్రమించుకున్న వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఆరోపించినా ప్రయోజనం లేదు. పట్టించుకునే నాధుడు కరువైయ్యారని అన్నారు. ఫాతిపెండర్ యజమాన్యంతో కుమ్మక్కై దేవదాయశాఖ అధికారులు అటు వైపుగా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవన్నారు. శివాలయం సంబంధించిన విగ్రహాలు సైతం మాయం చేసిన ఘనత వారికే చెందుతుంది. శివాలయానికి జరిగిన అన్యాయంపై దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ దృష్టి కల్పించి, శివాలయానికి సంబంధించిన స్థలాన్ని గుర్తించి, పరిరక్షించాలని కోరుతున్నారు. దేవాలయ స్థలాలను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అవినాష్ కుటుంబానికి న్యాయం చేయాలి

**- విద్యార్థి మృతికి కారణం హాస్టల్ యాజమాన్యమే**

**- ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్**



నర్సంపేట/జనవరి 7,(జర్నలిస్ట్ వార్త): విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విద్యార్థి అవినాష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నర్సంపేట పోస్ట్ మార్టం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లడుతూ నిర్మల్ జిల్లాకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థి కొండేల్వాడి అవినాష్ రెడ్డి జయముఖి కళాశాలలో చదువుతున్నారు. ఎదురుగా ఉన్న ప్రైవేట్ హాస్టల్లో విద్యార్థి అవినాష్ ఉండేవారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థి అవినాష్ విద్యుత్ ఘాతంతో మృత్యువాత పడ్డారని ఆరోపించారు. విద్యార్థి అవినాష్ మృతికి కారణమైన హాస్టల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుని, నిర్వాహకునిపై కేసు నమోదు చేసి, హాస్టల్ సీజ్ చేస్తూ, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకం రాకేష్, కార్యకర్తలు శశి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.